RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | బుధవారం | 27 -12 - 2023 | సంపుటి: 1 | సంచిక : 222 | పేజీలు : 4 | వెల : 5/-

## ప్రభుత్వానికి కళ్లు, చెవులు అధికారులే

మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ



2లో

# మాయి మాకివ్వండి..



- తెలంగాణ నిధులపై పీఎంకు సీఎం విజ్ఞప్తి
- ప్రధానమంత్రి మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- సీఎం హోదాలో పీఎంను తొలిసారి కలిసిన రేవంత్
- పలు అంశాలపై అరగంటకు పైగానే కీలక చర్చ
- తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తానని పీఎం హామీ
- తెలంగాణకు రావలసిన నిధులపై వినతి
- విభజన సమస్యల పరిష్కారంపై విన్నపం
- పెండింగ్ ప్రాజెక్టుల అనుమతికి అభ్యర్థన
- వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోదీని కలిశారు రేవంత్ రెడ్డి. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులపై చర్చించారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. విభజన హామీకి సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల మంజూరు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర పురోగతికి అవసరమైన విన్నపాల జాబితా పట్టుకుని రేవంత్, విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల గ్రాంట్లు, పెండింగ్ నిధుల గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉంది. ఈ పథకం కింద హైదరాబాద్ మినహా అప్పటి ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు 50 కోట్ల చొప్పున 450 కోట్లు రావాల్సి ఉంది. గత మూడేళ్లకు సంబంధించి 1,350 కోట్ల రూపాయల గ్రాంటు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విడుదల

మిగతా 2వ పేజీలో...



# ప్రభుత్వం ప్రాజెక్టుల యాత్ర


- సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ సర్కారు నజర్
- నిర్మాణం, ఇతర పరిస్థితులపై పరిశీలనకు ప్లాన్
- రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులకు మంత్రుల బృందం
- ఎల్లుండి మేడిగడ్డ సందర్శనకు ముగ్గురు అమాత్యులు
- వాస్తవ పరిస్థితులను మరోసారి బయటపెట్టే ప్రయత్నం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణ అసెంబ్లీని గత వారం ప్రాజెక్టులు, విద్యుత్, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా కుదిపేశాయి. ముఖ్యంగా ప్రాజెక్టులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర స్థాయిలో మాటల తూటాలు పేలాయి. ప్రాజెక్టుల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న ప్రభుత్వం వాటిని నిగ్గు తేల్చేందుకు కమిటీలను కూడా వేసింది. కమిటీలతో ఆగిపోని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు నేరుగా ప్రాజెక్టులను సందర్శించబోతున్నారు. అక్కడి వాస్తవ పరిస్థితులు తెలుసుకోనున్నారు. ఇందులో బాగంగా ఈ నెల 29న మేడిగడ్డను మంత్రులు పరిశీలిస్తారు. సాగునీటి శాఖ, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరో మంత్రి శ్రీధర్ బాబు మేడి గడ్డ ప్రాజెక్టును సందర్శిస్తారు. ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మంత్రులు మెడిగడ్డ బయలుదేరుతారు. మెడిగడ్డ బ్యారేజ్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై

మిగతా 2వ పేజీలో...

# పోల్‌బెల్ట్!




- కోల్‌బెల్ట్‌లో నేడే పోలింగ్
- సింగరేణి ఎన్నికలకు సర్వం సిద్ధం
- 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు
- ఎన్నికల బరిలో 13 కార్మిక సంఘాలు
- 39వేల మంది కార్మికులకు ఓటు హక్కు
- ఐదింటి వరకు పోలింగ్, తర్వాత లెక్కింపు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో సింగరేణి ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. 13 కార్మిక సంఘాలు పోటీ పడుతున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో... 39వేల మంది బొగ్గు గని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 650 మంది ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటుంటే, 460 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ఉంటుంది. సింగరేణి పరిధిలో 24 భూగర్భ, 18 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. 1998 నుంచి కార్మిక సంఘం ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు సంఘం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికల్లో 13 యూనియన్లు పోటీ పడుతున్నా, కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ల మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేయొద్దని కేసీఆర్ ఆదేశించారు. దీంతో ప్రచారం కూడా ఆశించిన స్థాయిలో చేయలేదు. గుర్తింపు సంఘానికి ముగ్గురు ముఖ్య నేతలు రాజీనామా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సింగరేణిలో టీజీబీకేఎస్ బలపడింది. 2012, 2017 కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించింది. 2017లో

మిగతా 3వ పేజీలో...



## ఉస్మానియాలో ఇద్దరు మృతి

- కరోనా వైరస్‌తో దుర్మరణం
- అప్రమత్తమైన ఆస్పత్రి బృందం
- వైద్యులకు పలు సూచనలు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** దేశ వ్యాప్తంగా కరోనా మళ్లీ అలజడి సృష్టిస్తోంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 116 కేసులు నమోదు కాగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 కేసులు 69కి చేరాయి. కాగా.. తెలంగాణలో సైతం కరోనా మహమ్మారి విస్తరిస్తోంది.

మిగతా 2వ పేజీలో...

## పీఠాభిషేకం మోడీకే..

- ప్రధాని పనితీరుపై భారత ప్రజలు హ్యాపీ
- 47శాతం మంది జనం బీజేపీవైపే మొగ్గు
- విపక్ష పాలిత రాష్ట్రాల్లోనూ కమలం పార్టీదే హవా
- వెల్లడించిన ఏబీపీ సీ ఓటర్ సర్వే నివేదిక
- పదేళ్ల మోడీ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ
- మూడోసారి బీజేపీకే అవకాశాలున్నట్లు ప్రచారం
- ఆప్ సీఎం కేజ్రీవాల్ పట్లా ఢిల్లీ ప్రజల్లో తగ్గిన క్రేజీ
- తెలంగాణలోనూ 42 శాతం మంది మోడీకే పట్టం
- చర్చనీయాంశంగా ఏబీపీ సీ సర్వే రిపోర్టు



**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** రాజకీయ నాయకులకు వచ్చే ఏడాది చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలతోపాటు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇటీవల సెమీఫైనల్‌గా భావించిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో బీజేపీ విజయం సాధించింది. దాంతో ఫైనల్‌గా భావించే

మిగతా 2వ పేజీలో...



## అయినా ఆగని రవాణా

- తెలంగాణకు భారీగా డ్రగ్స్ తరలింపు
- కొరియర్ సర్వీసుల ద్వారా బట్వాడా
- హైదరాబాద్‌లో పెద్దమొత్తంలో సీజ్
- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

2లో

# రేపు బీజేపీ భేటీ



- హాజరుకానున్న అగ్రనేత అమిత్‌షా
- టీబీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి వెల్లడి
- భవిష్యత్ వ్యూహంపై చర్చించే అవకాశం
- 10 ఎంపీ స్థానాలపై కన్నేసిన కమలం
- 90 రోజుల యాక్షన్ ప్లాన్‌కు మార్గనిర్దేశం

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గత ఎన్నికలతో పోల్చితే ఎక్కువ సీట్లు దక్కించుకోవడమే కాకుండా ఓటింగ్ శాతం కూడా మెరుగుపరుచుకుంది. అయితే ఇప్పుడు బీజేపీ అధిష్టానం త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల పై దృష్టి పెట్టింది. ఈ నేథ్యంలోనే ఈనెల 28న తెలంగాణ పర్యటనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల పై అమిత్ షా రంగారెడ్డి జిల్లా కొంగర్ కలన్ లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుల స్థాయి నుంచి దాదాపు వెయ్యి మందికి పైగా నేతలు హాజరు కానున్నట్లు సమాచారం. ఈ సమావేశంలోనే లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ బీజేపీ నేతలకు అమిత్‌శా దిశా నిర్దేశం చేయనున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభాపక్ష నేత ను మాత్రం ఇంకా ఎన్నుకోలేదు. దీంతో ఈనెల 28న అమిత్ షా నేతృత్వంలోనే

మిగతా 2వ పేజీలో...



## ప్రజాపాలన బాధ్యత ఉద్యోగులదే

- గిరిజన శాఖ మంత్రి సీతక్క స్పష్టం
- ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సన్మానం
- ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని వెల్లడి

4లో

# బైక్‌ను ఢీ కొట్టిన ఇన్నోవా

**మృతి చెందిన యువకుడు**

**యాచారం - ప్రభాత సూర్యుడు :** యాచారం రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం 25వ తేది సోమవారం రాత్రి 10:30 గంటలకు డి ఎస్ ఆర్ ఫంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. యాచారం మండలం మొండి గౌరెల్లికి చెందిన అన్నదమ్ములు కట్టెల నాని 18 సంవత్సరములు , కట్టెల సన్నీ 17 సంవత్సరములు, అతని స్నేహితుడు చెదురుబావి మనోహర్16 సంవత్సరాలు, ముగ్గురు కలిసి డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో పుట్టినరోజు వేడుకలకు హాజరై వస్తుండగా డి ఎస్సార్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వారి పల్సర్ బైక్ నెం టీఎస్ జెప 0361 వాహనంపై వస్తుండగా ఇన్నోవా కార్ నెంబర్ ఏపీ 28 డి 289గల డ్రైవరు అతివేగముగా, అజాగ్రత్త వాహనం నడపడం వల్ల ముగ్గురు వెళ్తున్న



పల్సర్ బైకు ఢీకొనగా కట్టెల నాని తండ్రి/ యాదయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కట్టెల సన్నీ, చెదురు బావి మనోహర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గాయపడిన వారిని పోలీసుల సహాయంతో హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ కి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పంచనామా చేసి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నమని సీఐ సైదయ్య తెలిపారు.

# అయినా ఆగని రవాణా

- **తెలంగాణకు భారీగా డ్రగ్స్ తరలింపు**
- **కొరియర్ సర్వీసుల ద్వారా బట్వాడా**
- **హైదరాబాద్‌లో పెద్దమొత్తంలో సీజ్**
- **ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు**



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** కొత్త సంవత్సర వేడుకలకు మరో వారం రోజుల సమయం మాత్రమే ఉండడంతో నగరంలోకి భారీగా మాదకద్రవ్యాల రాక మొదలైంది. తాజాగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు తెలంగాణలో భారీగా మత్తుపదార్థాలు పట్టుకున్నారు. రాష్ట్రంలో జోరుగా ఆల్ప్రాజోలం అనే డ్రగ్ విక్రయాలు జరుగుతున్నాయని తెలిసి నిఘా పెట్టారు. పరమేశ్వర కెమికల్స్ ఎండీ కిరణ్ కుమార్, లింగయ్య గౌడ్ అనే వ్యక్తుల నుంచి 70 కేజీల మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ ముఠాలో గచ్చిబౌలికి చెందిన నరసింహా కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీ నుండి 34 కేజీల మత్తు పదార్థాలను నరసింహ తీసుకొచ్చినట్లుగా గుర్తించారు. ఆల్ప్రాజోలం డ్రగ్‌ను పలు ఫ్యాక్టరీల్లో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. గత 25 ఏళ్లుగా డ్రగ్స్ ట్రాన్స్‌పోర్ట్‌లో నరసింహాగౌడ్ పని చేస్తున్నారు. ఆ పరిచయాలతోనే ఢిల్లీ నుంచి మెట్రో కొరియర్ సర్వీస్‌లో మత్తు పదార్థాలు తరలించినట్లుగా పోలీసులు గుర్తించారు. వీటి కోసం హవాలా మార్గాన్ని ఎంచుకున్నారు. దీంతో తెలంగాణలో ఆల్ప్రాజోలం డ్రగ్ విక్రయాలపై ఇప్పటిదాకా మొత్తం 66 కేసులు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఆల్ప్రాజోలం డ్రగ్ ఒక్కో గ్రాము 10 వేలకు అమ్ముతున్నట్లుగా డ్రగ్స్ ముఠా చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటిదాకా రూ.3.14 కోట్లు విలువైన ఆల్ప్రాజోలంను అధికారులు సీజ్ చేశారు.



# ఉస్మానియాలో ఇద్దరు మృతి

- **కరోనా వైరస్‌తో దుర్మరణం**
- **అప్రమత్తమైన ఆస్పత్రి బృందం**
- **వైద్యులకు పలు సూచనలు**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** దేశ వ్యాప్తంగా కరోనా మళ్లీ అలజడి సృష్టిస్తోంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 116 కేసులు నమోదు కాగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 కేసులు 69కి చేరాయి.కాగా.. తెలంగాణలో సైతం కరోనా మహమ్మారి విస్తరిస్తోంది. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కారణంగా ఇద్దరు రోగులు మృతి చెందారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలోని ఎమర్జెన్సీలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాడు. అతను కూడా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. కాగా.. ఆ ఇద్దరు రోగులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ అని తేలింది. ఇద్దరు రోగులు కూడా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు ఆస్పత్రి సుపరిండెంట్ నాగేంద్ర పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణలో 55, ఏపీలో 29 యాక్టివ్ కేసులు ఉన్నట్టు సమాచారం. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో? దేశ వ్యాప్తంగా నైట్ కర్ఫ్యూ విధించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు పీజీ డాక్టర్లు కూడా కరోనా బారిన పడినట్లు తేలింది.



# ప్రభుత్వానికి కళ్లు, చెవులు అధికారులే

**మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ**

**వరంగల్, ప్రభాతసూర్యుడు :** ప్రభుత్వానికి కళ్లు, చెవులు ప్రభుత్వ అధికారులే. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ చేపట్టాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ అన్నారు. మంగళవారం ప్రజాపాలన పై ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ పట్టాలని అధికారులను ఆదేశించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి. ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకుకొని ప్రతి దరఖాస్తును స్వీకరించాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తు దారునికి 5 నిమిషాల నుంచి10 నిమిషాల సమయం కేటాయించాలి.ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందని, అధికారులు బాధ్యతాయితంగా పని చేయాలన్నారు. దరఖాస్తు దారునికి రూపాయి ఖర్చు లేకుండా చూడాలన్నారు. అలాగే తగిన్నన్ని కౌంటర్లు, ఏర్పాటు చేసి రశీదు అందజేయాలన్నారు. అనంతరం ప్రతి దరకాస్తు వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ జా, వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పీఠాభిషేకం మోడీకే..

**మొదటిపేజీ తరువాయి..**
2024 సార్వత్రిక ఎన్నికల పై బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు పలు పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. నరేంద్రమోదీ నేతృత్వంలోని అధికార పక్షం ఎన్డీఏ మరోసారి అధికారం చేపట్టి.. హ్యాట్రిక్ కొడుతుందా, దాదాపు 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనపై ప్రజాభిప్రాయాన్ని ఏబీపీ సీ ఓటర్ సేకరించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 47 శాతం మంది ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉన్నారు. మోదీ పాలనపై 30 శాతం మంది అంత సంతృప్తిగా లేరని.. మరో 21 శాతం మంది అయితే ఏవిధంగానూ మోదీ పాలనతో సంతృప్తిగా లేమని చెప్పారు. 2 శాతం మంది ప్రధాని పాలనపై ఏ అభిప్రాయం లేదన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో 39 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 26 శాతం మంది తక్కువ సంతృప్తిగా ఉన్నారని, 25 శాతం మంది సంతృప్తిగా లేరని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో 36 శాతం మందికి మోదీ పాలనకు జై కొట్టారు. 37 శాతం మంది పర్లేదని, 34 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నారు.అత్యధిక పార్లమెంట్ సీట్లున్న యూపీలో 48 శాతం మంది ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 27 శాతం మంది పర్లేదు అని చెప్పగా.. మిగతా 25 శాతం మంది మోదీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ లో 54 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉండగా.. 26 శాతం మంది పర్లేదు అన్నారు. మరో 20 శాతం ప్రజలు మోదీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బిహార్‌లో నిర్వహించిన సర్వేలో పాల్గొన్న వారిలో 57 శాతం మంది పదేళ్ల మోదీ పాలనకు జై కొట్టారు. 22 శాతం మంది పర్వాలేదని చెప్పగా.. మిగతా 20 శాతం మంది మోదీ పని పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారం చేపట్టింది. కానీ కర్ణాటకలో 56 శాతం మంది ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తెలిపారు. 25 శాతం మంది ప్రజలు అసంతృప్తి వెల్లగక్కగా, మిగతా 19 శాతం మంది మోదీ పాలన పరవాలేదన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 42 శాతం తెలంగాణ ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారు. మరో 32 శాతం మంది అంచనాలు అందుకోలేకపోయారని చెప్పగా, మిగతా 21 శాతం మంది పదేళ్ల మోదీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో బీజేపీ విజయం సాధించడం తెలిసిందే. రాజస్థాన్‌లో 56 శాతం మంది ప్రధానిగా మోదీ పాలన బాగుందన్నారు. 25 శాతం మంది మోదీ నిర్ణయాలు పరవాలేవని చెప్పగా.. మిగతా 19 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో మధ్యప్రదేశ్‌లో 55 శాతం మంది ప్రధాని మోదీ నిర్ణయాలు, పనితీరును ప్రశంసించారు. 26 శాతం మంది ప్రధాని మోదీ పాలన పరవాలేదని చెప్పగా, మిగతా 19 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తేలింది. మహారాష్ట్రలో సీ ఓటర్ సర్వేలో పాల్గొన్న వారిలో 44 శాతం మంది ప్రధానిగా నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 30 శాతం మంది పరవాలేదని అభిప్రాయపడగా.. మిగతా 25 శాతం మంది మోదీ పాలన బాగోలేదన్నారు.

# రేపు బీజేపీ భేటీ

**మొదటిపేజీ తరువాయి..**
అసెంబ్లీ శాసనసభాపక్ష నేత ఎన్నికపై నిర్ణయం తీసుకోనన్నారు. అయితే తెలంగాణలో ఈసారి కనీసం పది పార్లమెంట్ సీట్లను గెలుచుకొవాలని లక్ష్యం పెట్టుకుంది. గత 2019 పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ 4 స్థానాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా అసెంబ్లీలో 8సీట్లు గెలిచిన ఊపులో లోక్‌సభ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బీజేపీ భావిస్తుంది.

**10 సీట్లు టార్గెట్**

తెలంగాణలో మొత్తం 17లోక్‌సభ స్థానాలుండగా, 2019 లో బీజేపీ 4 స్థానాలను గెలుచుకుంది. భారత రాష్ట్ర సమితి (గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి) 9, కాంగ్రెస్ 3, ఎంఐఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి.ఇప్పటికే బూత్ కమిటీల ఏర్పాటుకు బీజేపీ పావులు కదుపుతోందని, క్లస్టర్ల వారీగా కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారని, డిస్ట్రిబ్యూటెడ్ లీడర్‌షిప్ విధానాన్ని అవలంబించారని ఈ పరిణామాల గురించి తెలిసిన బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఓటరు బేస్ పెంచుకోవడం, ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీజేపీ రెండో ప్రత్యర్థిగా ఉన్న మరో 19 స్థానాల్లో ఎక్కువ మంది కార్యకర్తలను మోహరించడం పార్టీ ముందున్న రెండు లక్ష్యాలని ఆయన చెప్పారు.2018లో 6.10 శాతంగా ఉన్న బీజేపీ ఓట్ల శాతం మొన్న నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14.02 శాతానికి రెట్టింపు అయ్యాయి. కాంగ్రెస్ 39.40 శాతం ఓట్లను సాధించడంలో ముస్లిం ఓట్లు సహాయపడ్డాయని అవగతమవుతోంది. కాంగ్రెస్ 2018 ఎన్నికలతో పోలిస్తే 10% అదనంగా ఓట్లు సాధించింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేక అంశం పనిచేసింది. ఇది దాని ఓట్ల శాతం 37.35 శాతానికి తగ్గడానికి దారితీసింది. 2018తో పోల్చితే దాదాపు 10% ఓట్లు కోల్పోయింది.ఉత్తర తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో విజయాలు నమోదు చేసింది. పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్ ఛార్జి పి.మురళీధర్ రావు మాట్లాడుతూ పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రధాన ప్రత్యర్థి అనే భావన వచ్చేలా జోరుగా ప్రచారం చేయాలని చూస్తున్నాం..' అని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే రేసులో ఉన్న బీజేపీ సీనియర్ నాయకుడు చెప్పారు.రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానాన్ని బీఆర్ఎస్ చేజిక్కించుకోవడంతో ఈసారి లోక్‌సభ ఎన్నికలను బీజేపీ కూటమి, కాంగ్రెస్ కూటమి మధ్య ప్రత్యక్ష ద్విముఖ పోటీగా భావించనున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నాయకత్వ మార్పును తోసిపుచ్చినప్పటికీ, స్థానిక నాయకులకు బాధ్యతలను వికేంద్రీకరించడం ద్వారా సహకార నాయకత్వ నమూనాను పార్టీ అమలు చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు.పార్లమెంట్ ప్రవాస యోజనలో భాగంగా ప్రతి క్లస్టర్ కు ప్రధాన కార్యదర్శులను నియమించడంతో పాటు కేంద్ర నేతలు కీలక నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. "చేపట్టిన అభివృద్ధి పనుల గురించి సరళమైన ప్రచారం జరుగుతుందని, 2024 ఎన్నికల్లో 25 శాతానికి పైగా ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చుగ్ తెలిపారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి 20 శాతం ఓట్లు వచ్చాయి.అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో మద్దతు కూడగట్టుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని, అందువల్ల ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్నికలకు రెండు వారాల ముందు బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించినప్పటిలా కాకుండా, తమ అంతర్గత కమిటీ ఇప్పటికే 10 పార్లమెంటరీ నియోజకవర్గాలకు నాయకులను ఖరారు చేసిందని కిషన్ రెడ్డి చెప్పారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటం, బిఆర్ఎస్ తన ఎన్నికల యంత్రాంగాన్ని పునరుజ్జీవింపజేయాలని చూస్తున్న నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధమవడానికి తమకు తగినంత అవకాశం ఉందని బిజెపి భావిస్తోంది.



# న్యూ ఇయర్ హాలీడే..

- **జనవరి 1న సెలవు ప్రకటించిన ప్రభుత్వం**
- **ఒంటిగంట దాకా సంబరాలకు ఛాన్స్**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవడానికి తెలంగాణ రాష్ట్ర సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. డిసెంబర్ 31 రాత్రి 1 గంట వరకు ఈ సెలబ్రేషన్స్ జరుపుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 రాత్రి ఒంటి గంట వరకు పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు తెరచుకునేందుకు అనుమతి ఇచ్చింది. అయితే అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛిత సంఘటనలకు పాల్పడకూడదంటూ సూచనలు జారీ చేశారు.జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ సర్కార్ పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జనవరి 1వ తేదీని సాధారణ సెలవుగా ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఫిబ్రవరి రెండవ శనివారం సెలవును రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతన సంవత్సర వేడుకల కోసం పార్టీలు నిర్వహించే వారు, పబ్‌లు, క్లబ్‌లు, ఇతర పార్టీల నిర్వాహకులకు హైదరాబాద్ పోలీసులు పలు సూచనలు ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.తెలంగాణలో కొత్త సంవత్సరం సందర్భంగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద బ్యాంకులకు సెలవు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 1వ తేదీన సెలవు కాకుండా, జనవరిలో మరో మూడు సెలవులను కూడా రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. వీటన్నింటినీ సాధారణ సెలవుల్లో జాబితా చేశారు.

# మాయి మాకివ్వండి..

**మొదటిపేజీ తరువాయి..**
చేయాలని ప్రధాని మోదీని, సీఎం రేవంత్ కోరినట్లు తెలుస్తోంది.అలాగే కృష్ణా జలాల పంపకాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న క్రమంలో అటు ఏపీ, ఇటు తెలంగాణ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద భారీగా మోహించారు. ఏపీ పరిధిలో ఉన్న గేట్లకు కంచె ఏర్పాటు చేశారు. తమ నీళ్లను తాము వినియోగించుకుంటున్నామని చెప్పారు అక్కడి ఇరిగేషన్ అధికారులు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాబోయేది తమ ప్రభుత్వం అని నీటి పంపకాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులతో కూర్చొని చర్చించుకుంటామన్నారు.

# ప్రభుత్వం ప్రాజెక్టుల యాత్ర

**మొదటిపేజీ తరువాయి..**
పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేస్తారు. ప్రాణహిత ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టుల వివరాలు చెప్పి వాటి నిర్మాణంతో జరిగిన లాభ, నష్టాలు వివరిస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు వివరాలు మీడియాకు తెలపనున్నారు ఇద్దరు మంత్రులు. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన విద్యుత్ అంశాన్ని కూడా పరిశీలించి తెలపనున్నారు. మెడిగడ్డ, సిందిళ్ళ, అన్నారం బ్యారేజ్ సమస్యలు, వాటి పరిష్కారాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాలపై పవర్ పాయింట్ ప్రాజెక్టు అనంతరం మెడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌ను సందర్శించి పరిశీలిస్తారు. ఈ పర్యటనకు సంబంధించి నిర్మాణ సంస్థలకు సబ్ కాంట్రాక్టర్లలకు, ఈ నిర్మాణంలో సంబంధం ఉన్న వారిని కూడా ఆహ్వానించారు. ఇప్పటి వారికి సమాచారం ఇచ్చారు. మంత్రుల టూర్‌లో పాల్గొనాలని అన్ని వివరాలతో రావాలని సందేశం పంపించారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరు

**సిపిఐ నేత సుతారి**

**కోరుట్ల, ప్రభాతసూర్యుడు :** ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని సిపిఐ నేత ఏఐటీయ–ూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు.. మంగళవారం రోజున సిపిఐ 99 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆయన సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కమ్యూనిస్టు పార్టీ నేత సుతారి రాములు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిజాం నవాబ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టులు ముఖ్య భూమిక పోషించారన్నారు.. దేశంలోని సంస్థానాల్లో రాచరిక వ్యవస్థ నిర్మూలించాలని అందులో భాగంగానే వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచడం వెట్టి చాకిరి నీ నిర్మూలించటం నిజాం నవాబ్ నిరంకు సత్వానికి సమర గీతం పాడిందన్నారు.. దేశంలోని రైతులు కూలీలు ఉద్యోగుల హక్కుల పరిరక్షణగా ప్రజా పక్షాన ఉద్యమం కొనసాగిస్తూ ధైర్యంతో ముందుకు సాగుతుందన్నారు.. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదానాల వల్ల అధికారం కోల్పోయిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను వాగ్దానాలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజల పక్షాన ఉద్యమాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు మునుగోరు హనుమంతు, గల్ఫ్ జేఏసీ నేత రవిగౌడ్, కార్మిక సంఘ నేత చుక్క లక్ష్యం రాజన్ ఎస్.కె చాంద్ పాషా, రైతులు కూలీలు, కార్మికులు, పాల్గొని జెండా వందనం చేసి అమరవీ–రులకు నివాళులర్పించారు..

# దిగొచ్చిన సన్ బర్న్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
సన్‌బర్న్..! పేరుకు తగ్గట్టే ఇది ఫారెన్ ఫెస్టివల్. పాశ్చాత్య సంస్కృతిని తొందరగా అందిపుచ్చుకునే భారత్‌లోకి కూడా సన్‌బర్న్ ఎంట్రీ ఇచ్చింది. ఈ సన్‌బర్న్ షో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద షో. పెద్ద పెద్ద సౌండ్స్‌తో హుషారెత్తించే పాటలకు డ్యాన్స్ చేస్తుంటారు పార్టీ లవర్స్. పూనకాలు వచ్చినట్టు అందరూ ఊగిపోతుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇదో మ్యూజికల్ డ్యాన్స్ ఫెస్టివల్. 2007లో గోవాలో ఎంట్రీ ఇచ్చిన సన్‌బర్న్ ఈవెంట్‌కి.. నెమ్మదిగా క్రేజ్ రెట్టింపైంది. టాప్ ఈవెంట్ కావడం.. ఇండియాలో కేవలం గోవాలో మాత్రమే.. అది కూడా ఏడాదికి మూడు రోజులే జరుగుతుండటంతో వేల మంది ఈ ఈవెంట్‌కి వెళ్లడం స్టార్ట్ చేశారు. ఏటా ఎప్పుడెప్పుడు జరుగుతుందా అని ఆత్రుతగా ఎదురుచూస్తుంటారు పార్టీ లవర్స్. ఈవెంట్‌లో ఫుడ్, డ్రింక్స్ కూడా వెరీ స్పెషల్. ఫుడ్ అండ్ డ్రింక్ స్టాల్స్‌తో పాటు షాపింగ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తుండటంతో ఆల్ ఎట్ వన్ స్టాప్ అన్నట్టుగా మారింది. రాను రానూ క్రేజ్ రెట్టింపవుతూ వచ్చింది. విదేశాల్లో జరిగిన సన్‌బర్న్ ఈవెంట్ ఎలా ఉన్నా.. ఇండియాలో జరిగిన ఈవెంట్‌తో సన్‌బర్న్ రూపురేఖలు మారిపోయాయి. అసలే గోవా..! ఇష్టారాజ్య సంస్కృతి. డ్రగ్స్, అమ్మాయిలు, విదేశీ లిక్కర్, దేనికీ ఢోకా ఉండదు అక్కడ. ఇంకేం? రెచ్చిపోయారు ఈవెంట్ నిర్వాహకులు. బిగ్గెస్ట్ మ్యూజికల్ ఫెస్టివల్‌కి రిఫ్రెష్మెంట్ పేరుతో డ్రగ్స్, సెక్స్, న్యూడిటీ యాడ్ చేశారు. మరింత పాపులర్ అయ్యింది. ఈవెంట్ ఎంట్రీ పాసుల కోసం ఏడాది కాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఎంట్రీ పాసుల ధరలు కూడా లక్ష రూపాయలకు పైనే చేరింది. దీంతో.. బడాబాబులు సైతం వెళ్లడం స్టార్ట్ చేశారు. సెలబ్రిటీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టాలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని రాష్ట్రాల సెలబ్రిటీలు.. తమ రాష్ట్రంలో దొరకని ప్రైవసీని గోవా సన్‌బర్న్‌లో వెతుక్కున్నారు. 2007 నుంచి



2015 వరకు తిరుగులేకుండా జరిగిన సన్‌బర్న్ ఈవెంట్‌కి అడ్డంకులు ఎదురయ్యాయి. 2016లో గోవా ప్రభుత్వం సన్‌బర్న్ షోకి అనుమతులు రద్దు చేసింది. సన్‌బర్న్ ఈవెంట్ జరగకూడదని ఆదేశాలు జారీ చేసింది. దీంతో 2016, 2017లో పూణె వేదికగా సన్‌బర్న్ జరిగింది. ఇక్కడా.. ఇదే ధోరణి. శివసేనతోపాటు కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుకోవడంతో సన్‌బర్న్ ఇక్కడా నిలిచిపోయింది. గోవాలో ప్రభుత్వం మారడంతో 2019లో తిరిగి గోవాకు అడ్డా మార్చింది. అయితే.. 2017లో పూ–ణెతో పాటు హైదరాబాద్‌లో కూడా సన్‌బర్న్ నిర్వహించారు. 2017లో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన సన్‌బర్న్ షోకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అప్పటికే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన సన్‌బర్న్ షోకి అనుమతులు ఎలా ఇస్తారని కాంగ్రెస్ నాయకులు గచ్చిబౌలి స్టేడియం ఎదుట, సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఇదే ఈవెంట్‌కి ఓ వ్యక్తి గన్‌తో రావడం పెద్ద కలకలం రేపింది. చెకింగ్ పాయింట్‌లో గుర్తించిన పోలీసులు.. తుపాకీతో పాటు తుపాకీ క్యారీ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. 2019లో మాదాపూర్ నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సన్‌బర్న్ ఈవెంట్‌లోనూ పెద్ద రచ్చ అయ్యింది. బీజేపీ, బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నేతలు హోటల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. హోటల్‌పై రాళ్లు రువ్వారు. పెద్ద దుమారమే రేపింది. 2022 నవంబర్‌లోనూ శంషాబాద్ జీఎంఆర్ అరేనాలో సన్‌బర్న్ ఈవెంట్ జరిగింది. ఇక్కడా? ఇదే రచ్చ. కాంగ్రెస్ నేతలు అడ్డుకునేందుకు వెళ్లారు. ఈ ఈవెంట్‌లో ఓ యు–వకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పెద్ద కలకలం సృష్టించింది. అయితే.. తాజాగా మ–రోసారి సన్‌బర్న్ ఈవెంట్ పెద్ద దుమారం రేపుతోంది. సీఎం రేవంత్.. సన్‌బర్న్ విషయంలో సీరియస్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో సన్‌బర్న్ ఈవెంట్‌కు అనుమతులు ఇవ్వొద్దని ఆదేశించడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈవెంట్ నిర్వాహకుడు సుమంత్‌ని పిలిచి విచారించారు సైబరాబాద్ సీపీ. 2007లో శైలేంద్ర సింగ్ స్టార్ట్ చేసిన సన్‌బర్న్ రూపురేఖలే మారిపోయాయి. గోవా వెగటార్ బీచ్ వేదికా.. అరేబియా సముద్రం అంచున అద్భుతమైన సూర్యాస్తమయ సమయంలో మ్యూజిక్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేస్తుంటే ఆ మజానే వేరు. అలాంటి ఈవెంట్.. ఇప్పుడు అడ్డదారులు తొక్కింది. ఇప్పుడు సన్‌బర్న్ అంటేనే? అశ్లీలం, సెక్స్, డ్రగ్స్, గంజాయి..!

# లక్షకు కోటిస్తాం..

**ఆదిలాబాద్, ప్రభాతసూర్యుడు :** లక్ష రూపాయలను కోటి రూపాయలుగా మారుస్తామంటు బురిడీ కొట్టిస్తు ఘరానా మోసానికి పాల్పడుతున్న ముఠాను ఇచ్చోడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వెట్టర్లు, చీరలు అమ్మేముసుగులో జిల్లాలో కొన్ని చోట్ల మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముఠా మకాం వేసింది. అమాయకులే లక్ష్యంగా గ్రామాలలో జల్లెడ పట్టింది. సిరికొండ మండలం రాజంపేట్ గ్రామానికి చెందిన ఓ ఆదివాసివ్యక్తికి లక్షలలో ఉన్న డబ్బులను రెట్టింపు చేసి కోట్లలో మారుస్తామని నమ్మబలికింది. బాధితుడు గంపెడాశలతో నిందితులకు 3 లక్షల రూపాయల నగదును ముట్టజెప్పాడు. బాధితుడి 3 లక్షల రూపాయల నగదును తీసుకుని నిందితులు ఉడాయించారు. రోజులు గడుస్తున్నా డబ్బులు తీసుకున్న వ్యక్తులు తిరిగి రాకపోవడంతో బాధితుడు పోలీసులను సంప్రదించాడు. కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం బృందాలుగా అన్వేషంచి నిందితులను పోలీసులు పట్టుకున్నారు.

# పొగ మంచుతో పాట్లు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
తెలంగాణలో చలి తీవ్ర రోజురోజుకు పెరుగుతోంది. ఒకట్రెండు జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు పరిమితం అయ్యాయి. మిగతా జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరికొన్ని రోజులు పరిస్థితి ఇలానే ఉంటుందని వాతావరణ శాఖాధికారులు సూచిస్తున్నారు. సోమవారం వివిధ ప్రాంతాల్లో నమోదు అయిన ఉష్ణోగ్రతల వివరాలు పరిశీలిస్తే... కనిష్ట ఉష్ణోగ్రత 8.3 డిగ్రీలు సిర్పూర్‌లో నమోదు అయింది. ఆ తర్వాత స్థానాల్లో ఆదిలాబాద్ 9.2, మెదక్‌లో 11.6, రామగుండంలో 13.6, హకీంపేట్14.6, దుండిగల్ 14.7, నిజామాబాద్ 15.1, హనుమకొండ 15.5, హైదరాబాద్ 15.5 డిగ్రీలుగా ఉంది. అత్యధిక ఉష్ణోగ్రత విషయానికి వస్తే ఖమ్మంలో 31 డిగ్రీలు రిజిస్టర్ అయింది. పొగమంచు తెలంగాణ రాష్ట్రాన్ని కమ్మేస్తోంది. ఉదయం పది గంటలకి కూడా సూర్యుడు కనిపించడం లేదు. పది అడుగుల దూరంలో ఉన్న వస్తువులు, వాహనాలు, బిల్డింగ్స్, మనుషులు కనిపించడం లేదు. చలికి గజగజ వణికిపోతోంది. బయటకు రావాలంటే భయపడిపోతోంది. కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా ఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఎలాంటి వాతావరణ హెచ్చరికలను జారీ చేయలేదు. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, కుమ్రం భీం, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు మాత్రం చలి విషయంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగతా కొన్ని తెలం



గాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 29 డిగ్రీలు, 16 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 28.4 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 15.5 డిగ్రీలుగా నమోదైంది. 88 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.

# కర్కోటక ప్రేమ!

- **మాజీ ప్రియురాలిని హతమార్చిన యువకుడు**
- **చెన్నైలో ఘోరం.. యువతి సజీవదహనం**

**చెన్నై, ప్రభాతసూర్యుడు :** చెన్నై సిరుసేరి సమీపం పొన్మార్ ప్రాంతంలో ఓ యువతిని గుర్తుతెలియని వ్యక్తి కాళ్లు, చేతులు కట్టేసి సజీవదహనం చేశారు. సమాచారం అందుకున్న తాళంపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఆసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో మృతురాలు చెన్నై పెరుంగుడిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న నందినిగా వెల్లడించారు. నిందితుడు మృతురాలి మాజీ ప్రియుడు వెట్రి మ–ణిమారన్‌గా తెలిసింది. దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మదురైలోని హైస్కూల్ నుంచి నిందితుడు వెట్రిమారన్‌తో స్నేహంగా ఉండేవారు. వెట్రిమారన్ తిరువళ్లూరు జిల్లా మప్పేడులో నివాసం ఉంటుండగా, నందిని కన్నగి నగర్‌లోని అత్త ఇంట్లో ఉంటూ నుంగంబాక్కంలోని ఓ ప్రైవేట్ ఐటీ కంపెనీలో పనిచేస్తోంది. 2019లో వెట్రిమారన్ కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుని ఇంటి నుంచి బయటకు పంపించి వేశారు. కొన్నాళ్ల క్రితం బెంగళూరు వెళ్లి అక్కడ ఉద్యోగం చేయడం ప్రారంభించాడు. డబ్బు ఆదా చేసిన తర్వాత, లింగ మార్పిడి ఆపరేషన్ కోసం చెన్నైకి వచ్చాడు. వెట్రి మణిమారన్ ట్రాన్స్‌జెండర్ అని తెలుసుకున్న నందిని రాహుల్ అనే యు–వకుడిని ప్రేమించడం మొదలు పెట్టింది. రాహుల్‌ను వెట్రి మణిమారన్ కూడా ప్రేమిస్తున్నట్లు నందినికి తెలియడంతో అతన్ని మందలించింది. దీంతో ఆమెపై కోపం పెంచుకున్న మాజీ ప్రియుడు ఈ విషయమై గత 7 నెలలుగా ఆమెతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో నందినిని హతమార్చేందుకు వెట్రి మ–ణిమారన్ ప్లాన్ చేశాడు. నందిని పుట్టినరోజు కావడంతో వెట్రిమారన్ నందినిని సంప్రదించి గొడవ వద్దని,



పుట్టినరోజు కోసం సర్ ప్రైజ్ ప్లాన్ చేశానని, తాను చెప్పిన ప్రదేశానికి రావాలని కోరాడు. వీరిద్దరూ కలిసి సమీపంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లారు. సాయంత్రం 7.15 గంటల సమయంలో అతను ఆమెను పొన్మార్ రోడ్ సమీపంలోని ఖాళీ ప్లాట్‌కి తీసుకెళ్లాడు. బహుమతిని అందజేస్తాననే నెపంతో అతను ఆమె కళ్లకు గంతలు కట్టాడు. అనంతరం ఆమె చేతులు, కాళ్ళను గొలుసులతో కట్టేసి తాళాలతో బంధించాడు. ఆమె చేతి మణికట్టు, చీలమండలను కోసి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆమె అరుపులు విన్న బాటసారులు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా తీవ్ర గాయాలై నేలపై పడి ఉంది. అంబులె–న్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. నందిని వారికి రాహుల్ ఫోన్ నంబర్ ఇవ్వగలిగింది. దానికి డయల్ చేసి వెట్రిమారన్ తనను చంపేందుకు యత్నించాడని తెల్పింది. అతను సంఘటనా స్థలానికి వచ్చి ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి పోలీసులకు సహాయం చేశాడు. తీవ్ర గాయాలపాలైన నందిని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల నుంచి సమాచారం అందుకున్న నందిని తొలత వెట్రిమారన్‌కు కాల్ చేశారు. కుటుంబ సభ్యులు కాకుండా నందిని చనువుగా ఉండేది వెట్రిమారన్‌తోనే అయితే వెట్రిమా–రన్ వారి ఫోన్ కాల్స్ కట్ చేయడం ప్రారంభించాడు. ఆ తర్వాత నందిని చనిపోయిందని ఓ పోలీసు తెలిపాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు వెట్రిమారన్‌ను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు నేరం అంగీకరించాడు.

# పోల్‌బెల్ట్!

**మొదటిపేజీ తరువాయి..**

మొదటిపేజీ తరువాయి..

ఏకంగా టీజీబీకేఎస్ తొమ్మిది ఏరియాల్లో సత్తా చాటింది. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మందమర్రి, భూపాలపల్లి ఏరియాల్లోనే గెలుపొందింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో, ఈ ఎన్నికలపై ఆసక్తి పెంచింది. గత ఎన్నికల్లో పోటీ చేయని ఐఎన్‌టీయూసీ, మెజారిటీ ఏరియాలను గెలుపొందడానికి వ్యూహాలు అమలుచేస్తోంది. 2021 అక్టోబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్నా, ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపలేదు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు జరుగుతున్నాయి. అక్టోబర్ 30న పోలింగ్ జరగాల్సి ఉన్నా, అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. ఈనెల 27న పోలింగ్ నిర్వహించాల్సిందేనని హైకోర్టు ఆదేశించడంతో ప్రస్తుతం ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ వరాల జల్లుప్రస్తుతం సింగరేణి ఎన్నికలు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ వరాల జల్లు కురిపించింది. కార్మికులకు ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రకటించింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేస్తామని హామీ ఇచ్చింది. కారుణ్య నియామకాలు చేపడతామని, సింగరేణి దినోత్సవాన్ని సెలవుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, కార్మికుల వైద్యానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పింది. మహిళా కార్మికులు గని బయటే పని చేసే అవకాశం, కార్మికుల




న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని వరాలిచ్చింది అధికార కాంగ్రెస్ పార్టీ. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో ఒక్క చోట తప్ప అన్ని చోట్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే విజయం సాధించారు.

**ఎన్నికలకు సర్వం సిద్ధం**

**కొత్తగూడెం :** సింగరేణి కాలరీస్ సంస్థలో గుర్తింపు సంగం ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. తరువాత సుభాష్ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్లో కౌంటింగ్, పలితాలు వెల్లడిస్తారు. భూపాలపల్లిలో ఓటు హక్కు వినియోగించు కోనున్న కార్మికులు 5410 మంది. పోలింగ్ కేంద్రాలు 09 వున్నాయి. బ్యాలెట్ పద్దతిలో సీక్రెట్ ఓటింగ్ వుంటుంది. పోటీలో 13 గుర్తింపు యూనియన్లు వున్నాయి. భూపాలపల్లిలో ఐఎన్టీయూసి, ఏఐటీయూసీ మధ్య తీవ్ర పోటీ వుంది.

# కరెంట్ లేక నెల!

- **బాసరలో బాధితుల ఆందోళన**
- **బసవేశ్వర కాలనీవాసుల రాస్తారోకో**

**బాసర, ప్రభాతసూర్యుడు :** నిర్మల్ జిల్లా బాసర లోని రవీంద్ర పూర్ (బసవేశ్వర కాలనీ ) కాలనీ వాసులు ఆందోళనకు దిగారు. సుమారు పదిహేను ఇండ్లతో పాటు నాయగావ్ రోడ్డు మార్గం లో ఉన్న పంట పొలాలకు గత నెల రోజుల నుండి విద్యుత్ సరఫరా నిలిచిందని, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ బాసర విద్యుత్ ఉప కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్త పరచారు. ఇరవై సంవత్సరాల నుండి విద్యుత్ సరఫరా ఉందని రైల్వే ట్రాక్ కింద నుండి తమకు విద్యుత్ విద్యుత్ సౌకర్యం కల్పించారని, విద్యుత్ తీగకు మరమ్మత్తు వస్తే సరి చేయకుండా..! విరుద్ధంగా సప్లై ఇవ్వమని అధికారులు మాట దాట వే–స్తున్నారని అన్నారు. తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని, రైల్వే ట్రాక్ అవతల గతంలో లాగే విద్యుత్ సరఫరా ను అందించాలని కోరారు.

# గురుద్వారాలో మంత్రి కిషన్‌రెడ్డి పూజలు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం అమీర్పేట్ లోని గురుద్వార్‌ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ధర్మ పరిరక్షణకై పసి వయసులోనే ప్రాణాలను బలిదానం చేసిన సిక్కుల 10 వ గురువు, గురుగోవింద్ సింగ్ కుమార–ులైన జొరావర్ సింగ్, ఫతే సింగ్‌ను కేంద్రమంత్రి గుర్తుచేసుకున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# కావాల్సినవి ఇస్తాం..

- **పారిశ్రామికాభివృద్ధిపై సర్కారు స్పష్టం**
- **ఫ్యాక్స్‌కాన్‌కు పూర్తి సహకారం**
- **కంపెనీ ప్రతినిధుల భేటీలో సీఎం**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ప్రపంచంలోనే ప్రముఖ సంస్థ అయిన ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో పెట్టబోతున్న పరిశ్రమలు, ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వీరి భేటీ జరిగింది. తెలంగాణలో ఫాక్స్‌కాన్ ఏర్పాటు చేయబోయే భవిష్యత్తు ప్రాజెక్టులకు కావాల్సిన పూర్తి సహకారం తాము అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంగరకలాన్ నెలకొల్పబోతున్న ఉత్పాదక కేంద్రానికి కూడా మద్దతు అందిస్తామని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి జరగడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజల ఆకాంక్షలను కాపాడే బాధ్యత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని.. అన్ని వర్గాలకు స్నేహపూర్వకంగా ఉండే విధానాన్ని తాము అనుసరిస్తున్నామని అన్నారు.తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని ప్రభుత్వం ఇంకా వేగవంతం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, వాటి విస్తరణకు కావాల్సిన అనుమతులను సులభంగా అందించడంతోపాటు, మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు విధానపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని అన్నారు. 2023 ఏడాది మార్చిలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఫాక్స్ కాన్ తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ డివైజ్‌లు, ఉపకరణాలు తయారు చేస్తామని, సదరు కర్మాగారాలను ఏర్పాటు చేయడం ద్వారా వాటిలో ఒక లక్ష ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మొదటి దశలో, వచ్చే రెండేళ్లలో 25 వేల ఉద్యోగాలు ఈ సంస్థ కల్పించనుంది.ఫాక్స్‌కాన్ సంస్థ యాపిల్ ఐ ఫోన్లను తయారుచేస్తుంటుంది. ఫాక్స్‌కాన్ ప్రధాన క్లైంట్స్ లో గూగుల్, షియోమి, అమెజాన్, అలీబాబా గ్రూప్, సీస్కో, డెల్, ఫేస్‌బుక్, సోని, మైక్రోసాఫ్ట్, నోకియా వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తుంది. మన దేశంలో ఏపీ (శ్రీ సిటి), తమిళనాడు (శ్రీ పెరంబుదూర్), తెలంగాణ (కొంగర కలాన్), కర్ణాటకలో (బెంగళూరు) సంస్థకు కర్మాగారాలు ఉన్నాయి.ఫాక్స్‌కాన్ కంపెనీకి కేంద్రం నుంచి 50 శాతం, తెలంగాణ ప్రభుత్వం నుంచి 25 నుంచి 30 శాతం వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు మొదలైన పొరుగు రాష్ట్రాలు కూడా ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. అయితే ఇందులో 10 శాతం ఈక్విటీని రాష్ట్రం తీసుకోనుంది.

# అయ్యప్ప భక్తులు కనపడ్తలేరా..?

- **కాంగ్రెస్ సర్కారుపై బండి సంజయ్ ఫైర్**
- **స్వాముల పట్ల నిర్లక్ష్యమెందుకని ప్రశ్న**
- **హిందూ విశ్వాసాలపై కుట్రగా అభివర్ణన**
- **కరీంనగర్‌లో వీర బాల దివస్‌లో సంచలన వ్యాఖ్యలు**



**కరీంనగర్, ప్రభాతసూర్యుడు :** తీవ్రవాదులను తయారు చేస్తూ బలవంతపు మతమార్పిళ్లకు పాల్పడుతున్న తబ్లిగీ జమాతే సంస్థకు నిధులిస్తున్న ప్రభుత్వం 41 రోజుల కఠోర దీక్ష చేసే అయ్యప్ప స్వాములకు సౌకర్యాలు కల్పించేందుకు నిధులెందుకు కేటాయించడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. “శబరి మలలో గత కొద్దిరోజులుగా అయ్యప్ప స్వాములు పడుతున్న బాధలు ప్రభుత్వం కళ్లకు కన్పించడం లేదా? అంటూ ప్రశ్నించారు. ‘వీర్ బాల దివస్’ సందర్భంగా కరీంనగర్‌లో సిక్కులు నిర్వహించిన ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. గురుద్వారాలో పూజలు ఆచరించారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘ఇదంతా ఒక ప్లాన్ ప్రకారం జరుగుతున్న కుట్ర. హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నం. ఎక్కువ మంది దర్శించుకునే ధార్మిక ప్రదేశాల్లో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ, భక్తులు రాకుండా చేయాలనే కుట్ర. తిరుమలలోనూ పులులు వస్తున్నాయనే ప్రచారంతో భక్తులు దర్శించుకోకుండా చేస్తున్న దారుణం. హిందూ సమాజమంతా ఆలోచించాలి. మసీదులో పనిచేసే ఇమామ్‌లకు, చర్చిల్లో పనిచేసే ఫాస్టర్లకు జీతాలిస్తున్న ప్రభుత్వం ఆలయ పూజారులకు, గురుద్వారాలో పనిచేసే గురువులకు జీతాలెందుకు ఇవ్వడం లేదో ఆలోచించండి. ఒక వర్గం ఓట్ల కోసం హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల స్వార్థ రాజకీయాలకు తగిన బుద్ధి చెప్పాలి..’ అని బండి పిలుపునిచ్చారు. 41 రోజుల కఠోర దీక్ష చేసే అయ్యప్ప స్వాములను ఎందుకు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.

# ప్యాసింజర్ రైలులో అగ్నిప్రమాదం

- **పూర్ణ - పర్లి ట్రైయిన్‌లో మంటలు**
- **లగేజ్ కోచ్‌లో సరుకులు, ఫర్నిచర్ దగ్ధం**



**నాందేడ్, ప్రభాతసూర్యుడు :** ప్యాసింజర్ రైలులో ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. లగేజ్ కమ్ గ్వార్ వ్యాన్ కోచ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకునే లోపే బోగీలోని లగేజ్, ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయాయి. అనంతరం దాదాపు అరగంటపాటు శ్రమించి ఫైర్ ఫైటర్స్ మంటలను ఆర్పేశారు. మహారాష్ట్రలోని నాందేడ్ రైల్వే స్టేషన్‌లో పూర్ణ-పర్లి ప్యాసింజర్ రైలులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్టేషన్ సిబ్బంది ద్వారా సమాచారం అందిన వెంటనే రైల్వే అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు.



# ప్రజాపాలన బాధ్యత ఉద్యోగులదే

- **గిరిజన శాఖ మంత్రి సీతక్క స్పష్టం**
- **ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సన్మానం**
- **ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని వెల్లడి**

**నర్సంపేట, ప్రభాతసూర్యుడు :** ఆదివాసి సంక్షేమ,సాంస్కృతిక సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి న రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుంది నేను మీ ఇంటి ఆడబిడ్డ ను మీరు నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఈ రోజు మంత్రిగా పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించడం జరిగింది కచ్చితంగా ప్రజలు నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని నన్ను ఆదరించి ఆశీర్వదించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి మిమ్ములందరిని కలిసే అవకాశం కల్పించిన ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవ సంఘం నేతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుంది నేను మీ ఇంటి ఆడబిడ్డ ను మీరు నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఈ రోజు మంత్రిగా పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించడం జరిగింది కచ్చితంగా ప్రజలు నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని నన్ను ఆదరించి ఆశీర్వదించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి మిమ్ములందరిని కలిసే అవకాశం కల్పించిన ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవ సంఘం నర్సంపేట గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధి లో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉంటుందని అన్నారు.



# కట్టుడే లేటు!

- **తెలంగాణలో వచ్చేసిన జీవో**
- **చలాన్ల బకాయి చెల్లింపులకు ఛాన్స్**
- **ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు**
- **ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీ**
- **రాబడి పెంచుకునే పనిలో ప్రభుత్వం**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** డిస్కౌంట్ పై ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం.. టూవీలర్స్ పై 80 శాతం, త్రీ వీలర్స్ పై 90 శాతం, కార్లపై ఉన్న చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఈ మేరకు రవాణా శాఖ కార్యదర్శి జీవో జారీ చేశారు.ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడడం వల్ల పోలీసులు వేసిన చలాన్లు పేరుకుపోయిన వారికి పోలీసులు ఓ సదావకాశాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే. చలాన్ల చెల్లింపు చేస్తే భారీ డిస్కౌంట్ ఉంటుందని పోలీసులు ప్రకటించారు. దీంతో తమ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లను కట్టేందుకు జనం ఎగబడడంతో ట్రాఫిక్ చలాన్ల సైట్ కాస్త నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి (డిసెంబర్ 26) నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించొచ్చని అవకాశం కల్పించింది. కానీ, వాహనదారులు తొలిరోజే చలాన్లు కట్టడానికి ఎగబడడంతో సైట్ పై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగిపోయి క్రాష్ అయింది. దీంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. డిస్కౌంట్ల ద్వారా పెండింగ్ చలాన్ల బకాయిలు క్లియర్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. అదీకాక వాహనదారులకు జరిమానాల భారం కూడా తగ్గుతుంది. ఈ క్రమంలోనే నేడు ఉదయం నుంచే ట్రాఫిక్ చలాన్లు కట్టేందుకు వాహనదారులు ఈచలాన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి.. తమ చలాన్లు క్లియర్ చేసుకొనేందుకు ప్రయత్నించారు. దీంతో ఈ చలాన్ వెబ్‌సైట్ లో వెహికల్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత డీటెయిల్స్ చూపించడం లేదు. దీంతో వినియోగదారులు పదే పదే రీఫ్రెష్ చేస్తూ అయోమయానికి గురవుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు విజ్ఞప్తి చేసున్నారు.న్యూ ఇయర్ వేళ పోలీసులు వాహనదారులకు ఈ కానుక ఇచ్చినట్లు అయింది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై భారీ డిస్కౌంట్ లో భాగంగా బైక్‌లు, స్కూటర్లపై 80 శాతం, ఆటోల చలాన్ల విషయంలో 80 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. కార్లు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలపై పెండింగ్ చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ కల్పించారు. ఆర్టీసీ డ్రైవర్లకు, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీని ప్రకటించారు. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులో రాయితీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓకే అనడంతో పోలీస్ అధికారులు ఈ ఆదేశాలు జారీ చేశారు. వెబ్‌సైట్‌లో వాహనదారులు ఈ నెల 26 నుంచి జనవరి 10 వరకు ఆన్ లైన్‌లో పెండింగ్ చలాన్లను రాయితీపై చెల్లించవచ్చని అధికారులు వెల్లడించారు.




# రాజేంద్రనగర్‌లో రోడ్డు ప్రమాదం

**రంగారెడ్డి, ప్రభాతసూర్యుడు :** రాజేంద్రనగర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. పివిఎన్నార్ ఎక్స్ప్రెస్ వే 245 వద్ద మోటర్ సైకిల్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. పొగమంచు కారణంగా వాహనాలుకనబడని నేపథ్యంలో ప్రమాదంజరిగింది.ఘటనలో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215